# అత్తమనసు

- కె. కె. భాగ్యశ్రీ

అప్పుడు సమయం అయిదున్నర. తిమిరాన్ని తొలగించి జగతికి వెలుగుని వ్వాలని సూర్యభగవానుడు తాపత్రయపడుతున్నాడు.

వేకువ వెలుతురు రేఖల్ని తనతోపాటు తీసుకువస్తోంది. మంచున తడిసిన ప్రకృతి, ఏ చేయి తిరిగిన చిత్రకారుడో గీసిన తైలవర్ణచిత్రంలా వుంది.

వీధిలోకి వున్న గ్రిల్స్ జాఫరీలో పడుకుని వున్న రాజేశ్వరమ్మ పక్షుల కిలకిలా రావాలకి మేలుకుంది.

''అప్పుడే తెల్లారిందా...!'' అని తనలో తానే అనుకుంటూ... ''అమ్మా కావేరీ! తెల్లారిపోయింది. నాకు, పెరట్లోకి వెళ్లవలసిన అవసరం వుంది. ఆ చేతే స్నానం కూడా కానిచ్చేస్తే ఓ పనైపోతుంది. త్వరగా రాతల్లీ...!'' అంటూ కోడల్ని కేకేసింది.

ఆవిడ వయస్సు డబ్బై పైబడింది. మొన్నటివరకూ దృఢంగా తిరిగిన మనిషే... ఎంతయినా వృద్ధాప్యం మీదపడింది కదా! జవసత్వాలన్నీ ఉడిగిపోయిన ఆ దశలో మరో మనిషి సాయంలేకుండా ఏ పనీ చేసుకోలేదు...

అత్తగారి పిలుపు చెవిలో పడగానే పెరట్లో నీళ్ల పొయ్యి రాజేస్తున్న కావేరి ఉలిక్కిపడింది.

''ఇలా తెల్లారిందో లేదో అప్పుడే మొదలు ఇంక. కావేరీ కావేరీ అంటూ ఒకటే కాకిగోల...!'' విసుగ్గా తనలో తనే అనుకుంది కావేరి.

అయితే ఈ మాటలేవీ ఆమె పెదవి దాటి బయటకు రాలేదు. కారణం అత్తగారి మీద కాస్తో కూస్తో గౌరవంతోపాటు, భర్త దగ్గరుండే భయభక్తుల వలన దేనికీ నోరు మెదపదు.

కావేరి కోపానికి కూడా కారణం లేకపోలేదు. రాజేశ్వరమ్మకి నలుగురు కొడుకులు. అందులో కోదండం రెండోవాడు. భర్త పోయాక మిగిలిన కొడుకులందరి దగ్గరా తల రెండేళ్లు గడుపుతూ వచ్చింది. కాని కోదండం దగ్గర వుండడం మాత్రం ఇదే మొదటిసారి.

కోదండం చేసేది పల్లెటూళ్లో మాస్టర్ గిరీ. పట్నవాసానికి అలవాటు పడిన రాజేశ్వరమ్మ, ఈ మారుమూల పల్లెలో వుండలేక రాలేదిన్నాళ్లూ కొడుకు, కోడలు ఎన్నిసార్లు పిలిచినా.

తన ఒంట్లో ఓపిక వున్నన్నాళ్లూ మిగిలిన ముగ్గురు కోడళ్లకీ ఊడిగం చేసింది. జీతం భత్యం లేని నౌకరీ చేసింది. కాని.. కావేరికి మాత్రం ఎప్పుడూ ఏ రకమైన సహాయం చేయలేదు. అది.. కావేరి మీద ద్వేషంతో మాత్రం కాదు.

అందుకే కావేరికి ఆవిడ మీద చిన్న కోపం! కాని... అదేమీ బయటపడనివ్వదు ఆమె.

రాజేశ్వరమ్మ ఒంట్లో సత్తువ వున్నన్నాళ్లూ ఆవిడని ఇష్టం వచ్చినట్లు తమ అవసరాలకి వాడుకున్న మిగిలిన ముగ్గురు కోడళ్లూ.. ఆవిడ శక్తిహీనురాలయినాక ఆవిడని వదిలించుకుందికి చేసిన ప్రయత్నాలకి పర్యవసానమే ఆవిడ ఈ పల్లె చేరడం.

కావేరి మొదట చిర్రుబుర్రులాడింది ''ఏనాడూ తనకే సాయంచేయని అత్తగార్ని చూడలేనంటూ.

కాని... కోదండం దెబ్బలాడాడామెని. ''బ్రతికిన న్నాళ్లు బ్రతకదు ఆవిడ. ఈ వయసులో అమ్మని చూడమని అనడం మనకు సబబు కాదు. ఆవిడనీ వృద్ధాప్యంలో ఆదరించి, ఆదుకోవడం కొడుకుగా నా విధి. నన్నునుసరించడం నీ ధర్మం..!'' అని.

అతని మాటలకి కావేరి కన్విన్స్ అయ్యింది.

ఆవిడకెప్పుడేం కావలసినా అడగకుండానే అమర్చిపెడ్తుంది. ఆవిడ చాదస్తానికి అప్పుడప్పుడు చికాకు కలిగినా తమాయించుకుంటుంది.

''కావేరీ... కావేరీ... త్వరగారా తల్లీ!'' రాజేశ్వరమ్మ కంఠం ఖంగుమనడంతో ఆలోచనల్లో మునిగిపోయిన కావేరి ఉలిక్కిపడి ఆవిడ దగ్గరికి నడిచింది.

ఓ ప్రక్క కావేరి, ఓ ప్రక్క ఊతకర్ర సాయంతో మెల్లగా పెరట్లోకి నడిచింది రాజేశ్వరమ్మ.

ఆవిడ కాలకృత్యాలు తీర్చుకున్నాక, వేణ్ణీళ్లు తొలిపి స్నానం చేయించింది కావేరి.

స్నానం చేయిస్తున్నప్పుడు ఆవిడ ఎప్పుడూ ఒంటిన దోపుకుండే చిక్కం లాంటి సంచీ తీసి ప్రక్కన పెట్టుకుంది.

దానిమీద పడింది కావేరి దృష్టి.

ఆ సంచీలో ఏముందో ఆమెకింతవరకు తెలి యదు.

ఏముందో అత్తగార్ని అడగాలంటే ఆవిడ ఏమ కుంటుందోనన్న సంశయం.

''కొంపదీసి ఏ నల్లమందో కాదుగదా?'' ఆ ఆలో చనకే కావేరి గుండె గుభిల్లుమంది.

ఎందుకంటే కావేరి మేనత్త ఒకావిడకి వాతం నొ ప్పులు, నిద్రలేమి వగైరా బాధలుండేవి. అందుకే ఆవిడ చాటుగా నల్లమందు తెప్పించుకొని రోజూ రాత్రి పడుకునే వేళ గురివింద గింజంత నల్లమందు మింగడం కావేరికింకా గుర్తే. దానివలన ఎన్ని అనర్థాలు జరిగాయో ఆమె ఇప్పటికీ మరచిపోలేదు.

కాని.. అత్తగారికి ఆ అలవాటు వున్నట్లు ఎప్పుడూ అనిపించలేదు.

అందులో వుండేది మరేమయ్యుంటుంది?

ఏముందో దొంగతనంగానయినా చూడాలంటే ఆవిడ సర్వకాల, సర్వావస్థలందు ఆ సంచీని విడిచి పెట్టదు. స్నానం చేసినప్పుడు కూడా దాన్ని తన ప్ర క్కన పెట్టుకొని, బట్టకట్టుకోగానే తిరిగి తన బొడ్లో దోపుకుంటుంది.

ఇంత చరిత్ర వుందా సంచీకి.

ఎప్పటికయినా ఆ రహస్యాన్ని ఛేదించాలని కావేరి ప్రయత్నం.

ఆవిడ బట్టలు కట్టుకోవడం పూర్తయినాక మెల్లగా ఆవిడని మంచం దగ్గరకి తీసుకొచ్చి కూర్చోపెట్టింది కావేరి.

కంచుగంటలా ఖంగుమనే కంఠంతో ఆవిడ విష్ణుస హస్ర నామం, లక్ష్మీ అష్టోత్తరం, లలితాసహస్రం వగైరా స్తోత్రాలన్నీ చదవడం మొదలెట్టింది.

అదావిడ నిత్యకృత్యం.

అప్పుడు కరెక్టుగా ఆరున్నరయ్యింది.

''అమ్మో... ఆరున్నరయిపోయింది'' అను కుంటూ ఛెంగున లేచారు కోదండం పిల్లలు పద్దెని మిదేళ్ల వసంత, పదిహేనేళ్ల ప్రదీప్.

బామ్మ కంఠంలో స్తోత్రాలు వినబడితే కరెక్టుగా ఆరున్నరవుతుందని వాళ్లకి తెలుసు.

గబగబ స్నానాలు కానిచ్చారు.

ఎనిమిదవగానే వంటింట్లోకి వచ్చింది వసంత ''అమ్మా! బాక్స్ రెడీనా...!'' అంటూ.

రోజూ ప్రక్కనున్న టౌన్‌కెళ్లి చదువుకుంటారు వాళ్లి ద్దరూ.

''ఇదిగో అయిపోయిందే. ఈలోపు టిఫిన్ చేయి'' ప్లేట్లో నాలుగిడ్లీలు, కారప్పొడి, కొబ్బరి చెట్నీ అందించింది కావేరి.

''బామ్మ తిందా!'' వసంత ప్రశ్నించింది.

''ఏదీ ఇంకా ఇవ్వలేదు, నాచేయి ఖాళీలేక'' కావేరి చెప్పింది. ఆ ప్లేటందుకుని రాజేశ్వరమ్మ దగ్గ రగా వచ్చింది వసంత.

''బామ్మా! ఇంద టిఫిన్ చేయి'' స్టూల్ ముందుకు లాగి, దానిమీద ప్లేటు పెడుతూ అంది వసంత.

''నాతల్లే నాతల్లే! నేనంటే ఎంత ప్రేమే నీకు. నీకేం చేశాననే!'' రాజేశ్వరమ్మ కళ్లు నీళ్లతో నిండాయి మనవరాలి ఆప్యాయతకి.

''అదేంమాట బామ్మా... నువ్వేం చేసినా, చేయకపోయినా మా బామ్మవే కదా!'' అంది వసంత ఆవిడ మెడచుట్టూ చేతులు వేసి గారంగా.

ఈలోపు కావేరి గ్లాసునిండా పాలు తెచ్చి ఇచ్చింది.

టిఫిన్ చేసి, పాలు త్రాగాక ఆవిడ ప్రాణం తెరిపిన పడింది.

''బామ్మా! నేను కాలేజీకి వెళ్లొస్తాను'' బాక్స్ తీసుకుని బయలుదేరింది వసంత.

''ఈవిడంటే దీనికెందుకో ఇంత మమకారం. ఏనాడయినా ఎత్తుకొని లాలించిందా ఏమన్నానా!'' మూతి మూడు వంకర్లు తిప్పింది కావేరి.



• • •

ఆరోజు వసంతకి పెళ్లిచూపులు. ఉన్నంతలో ఇల్లు శుభ్రంగా అలంకరించింది కావేరి. మైసూర్ పాక్, మిక్చర్ తయారుచేసింది.

పెళ్లికొడుకు ప్రక్కనే వున్న ఊర్లోనే యు.పి.స్కూల్ హెడ్ మాస్టరట.

రోజ్ కలర్ బిన్నీ టస్సర్ శారీలో వసంత అందంగా మెరసిపోతోంది.

లూజ్‌గా అల్లిన జడలో తొంగిచూస్తున్న ఎర్ర గులాబీ, పెదవుల మీద మెరిసే చిర్నవ్వు.

సింపుల్‌గా వుంది వసంత.

ఆమెను చూస్తూ అనుకుంది రాజేశ్వరమ్మ. ''పెళ్లికొడుకు తప్పక నచ్చుకుంటాడు!'' అని.

పెళ్లివారు రానే వచ్చారు. చేయవలసిన మర్యాదలన్నీ ఘనంగానే చేశారు కోదండం దంపతులు.

వసంత రూపం పెళ్లికొడుకు మనసు మీద చెరగని ముద్ర వేసింది తొలిచూపులోనే.

మిగిలిన విషయాలన్నీ వెళ్లాక ఉత్తరం రాస్తామని చెప్పి వెళ్లిపోయారు పెళ్లివారు.

• • •

నిద్రరాక అసహనంగా మంచం మీద పొర్లుతున్న రాజేశ్వరమ్మ కొడుకు గదిలోంచి మాటలు వినరావడంతో లేచికూర్చుంది.

''ఇప్పుడు ఏం చేయడమండీ. అన్నివిధాల మంచి సంబంధం. ఇది వదులుకుంటే మళ్లీ ఇంత మంచిది దొరకడం కష్టం. మనుషులు కూడా మంచివాళ్లని విన్నాం. ఎలాగండీ?'' కావేరి కంఠం బరువుగా పలికింది.

''అదే ఆలోచిస్తున్నాను కావేరీ. దాని పేర ఎంతో కొంత దాచుంచాం. కట్నం క్రింద అదిచ్చేస్తాం. కాని.. కాని.. వాళ్లు దాని ఒంటిమీద పదితులాల బంగారం పెట్టాలని అంటున్నారు. తూగలేమంటే 'మీ పిల్ల ఒంటిమీదే కద వుంటుంది' అని అడుగుతున్నారు. ఏం చేయాలో అర్థం కాలేదు'' సాలోచనా అన్నాడు కోదండం.

ఉన్న ఒక్కగానొక్క పిల్ల పెళ్లి వున్నంతలో ఘనంగా చేయాలన్నదే అతని తాపత్రయం.

''చూద్దాం ఏదో ఒక మార్గం దొరకకపోదు. అంతా ఆ దేముడి దయ'' అంటోంది కావేరి ధైర్యం చెప్తున్నట్లుగా.

అంతా వింటున్న రాజేశ్వరమ్మ ఒక నిర్ణయానికి వచ్చింది.

ఆ నిర్ణయానికి వచ్చాక ఆమెకి హాయిగా నిద్రపట్టింది.

• • •

''ఒరే అబ్బాయ్.. మొన్న వెళ్లిన పెళ్లివారేం కబురు చేశార్రా?'' మర్నాడు ఉదయం కొడుకునడిగింది

## గాలి నుంచి నీరు

న్యూజిలాండ్‌లోని వెల్లింగ్‌టన్‌లో గల ఒక కంపెనీవారు ఓ అద్భుతాన్ని సృష్టించారు. గాలి నుంచి నీటిని సృష్టించడమే ఆ వింత. పరిశుభ్రమైన జలాన్ని వాయువు నుంచి సేకరించి, వారు కవర్లలో పోసి అమ్ముతున్నారు. ప్రస్తుతం రోజుకు 20 లీటర్ల 'గాలి నీరు'ను వారు తయారు చెయ్యగలుగుతున్నారు! ఆ కంపెనీకి చుట్టుప్రక్కల గాలి నుంచి ఈ నీటిని రూపొందిస్తున్నారు. మనం నల్లాల్లోని నీళ్లు భయపడుతూ తాగి రోగాలను తెచ్చుకోవడం కన్నా ఆ 'గాలి నీరు' తాగడం మంచిది కదూ! మన దేశానికి, అందునా మన ఆంధ్ర దేశానికి ఆ నీరు ఎప్పుడు వస్తుందో కదా!

## ప్లాస్టిక్ సీసాల బెడద

సిమ్లాలోని మునిసిపల్ కార్పొరేషన్, నగరంలో ఎక్కడా ప్లాస్టిక్ సీసాలను, గ్లాసులను పడ వెయ్యకూడదని ఒక ఆర్డరు జారీ చేసింది. అలా చేసినవారిని కఠినంగా శిక్షిస్తామని ప్రకటించింది. పిమ్మట రైల్వేశాఖవారు ఇదే ప్రకటనను తమ రైల్వేస్టేషన్లలో, ఇతర స్టేషన్లలోనూ ప్రకటించారు. డిస్పోజబుల్ ప్లాస్టిక్స్‌ను, పోలిథిన్ అయిటమ్‌లను, రైళ్లలో, స్టేషన్లలో వాడరాదని ఓ తాఖీదు ఇచ్చారు. వాతావరణ కాలుష్యాన్ని నిరోధించడానికి ఈ విధంగా చేశామని మంత్రి నితీష్ అన్నారు. మన దేశంలో 11వేల రైళ్లు 1.2 మిలియన్ల జనాన్ని ఆయా ప్రదేశాలకు చేరుస్తూంటాయి. ప్లాస్టిక్ సీసాల బెడద తప్పడం వలన వాతావరణ కాలుష్యం తగ్గుతుంది.

-కొడిమెల

రాజేశ్వరమ్మ.

''అన్నీ బాగానే వున్నాయమ్మా. కట్నం యాభైవేలు కావాలంటున్నారు. అదెలాగో సమకూరుస్తాను. కాని...'' ఆగాడు కోదండం.

''కాని.. ఏమిట్రా'' విషయమేమిటో అతని నోటనే వినాలన్న తపనతో రాజేశ్వరమ్మ రెట్టించింది.

''మరేం లేదమ్మా... వసంతకి పది తులాల బంగారం పెట్టమని అడుగుతున్నారు. అతికష్టం మీద ఒక గొలుసు, జతగాజులు, చెవులకి జూకాలు చేయించేసరికే నా తాతలు దిగొచ్చారు. ఇప్పుడంత బంగారానికి డబ్బెక్కడనుండి తేవాలో బోధపడలేదు. ఇంతమంచి సంబంధం చేచేతులా వదులుకోనేందుకు మనసు రావటంలేదు'' చేతులు నులుముకుంటూ చెప్పాడు కోదండం.

''నువ్వు పెళ్లి అన్ని పెళ్లి ఏర్పాట్లు చేసుకోరా. బంగారం అదే వస్తుంది'' ధీమాగా అంది రాజేశ్వరమ్మ.

''అదెలాగమ్మా...'' ఆవిడ నిబ్బరం చూసి ఆశ్చర్యపోతూ అన్నాడు కోదండం.

''అమ్మాయ్ వసంతా... ఇలా రామ్మా ఒకసారి'' గట్టిగా పిలిచింది రాజేశ్వరమ్మ.

ఎందుకో అర్థంకాలేదు కోదండానికి, గడప దగ్గర కూర్చున్న కావేరికి.

''ఏం బామ్మా!'' అంటూ వచ్చింది వసంత.

''ఇలారా తల్లీ...'' వసంతను దగ్గరగా కూర్చోబెట్టుకొని రొంటినున్న సంచీ తీసిందావిడ.

''అందులోంచి ఏం తీస్తుందీవిడ'' అందరికీ ఈ విషయం ప్రశ్నార్థకంగా నిలిచింది.

అందులోంచి తళతళలాడుతూ, మెరుస్తున్న ఎనిమిది పేటల చంద్రహారం బయటకు తీసింది రాజేశ్వరమ్మ.

తన దగ్గరగా వున్న వసంత మెడలో దానిని వేసింది.

ఆశ్చర్యాంబుధిలో మునిగిపోయారందరూ.

విస్మయంగా దాన్నోసారి తడుముకుంది వసంత.

''అమ్మా! ఏమిటిది? ఇదెక్కడిది నీకు?'' అడిగాడు కోదండం తేరుకుని.

''అంతా చెప్తారా... దీన్ని మీ నాన్నగారు రిటైరయి వచ్చిన డబ్బుతో చేయించార్రా. బ్యాంకుల్లో డబ్బు వేస్తే దానికోసం నీ కొడుకులు నిన్ను వేధిస్తారు. అందుకని బంగారం రూపంలో చేయించి నీదగ్గర దాచుకో అని ఆయనే స్వయంగా పురమాయించి దీన్ని తయారు చేయించార్రా...!''

దీన్నెన్నాళ్లో మెళ్లో వేసుకోలేదు. ఇంతలో మీ నాన్నగారు ... పడ్డారు. పోయేముందు నన్ను పిలిచి...

''రాజేశ్వరీ! ఇది నీ దగ్గరున్నట్లు ఎవరికీ తెలీ... వ్వకు. తెలిస్తే దీనికోసమని ప్రేమ నటించి ... శాక నిన్ను తరిమేస్తారు. ఎవరు నిజంగా నిన్ను ... పూర్వకంగా సాకి... ప్రతిఫలాపేక్ష లేకుండా ... చేస్తారో వారికే దీన్ని ఇయ్యి''మని మరీ ... చెప్పారు.

నా ఒంట్లో శక్తున్నన్నాళ్లూ నన్ను వాడుకొని ... వాత నన్ను వారిదగ్గరనుండి పంపించేయ... ''పిల్ల పురుటికొస్తుంది. అందరికీ చాకిరీ చే... నని'' మీ ఒదిన, ఉద్యోగ భారంతో మీకు సే... చేయలేనని ఒక మరదలు, ''కొత్తగా పెళ్లయ్... కదా.. మాకెందుకీ లంపటం'' అన్న భావంతో ... మరదలు నన్ను మీదగ్గరకు పంపించారు!''

ఆయాసంతో ఆగిందావిడ.

''బామ్మా...'' కంగారుగా ఆవిడ గుండె... రాసింది వసంత.

మరేం ఫరవాలేదన్నట్లుగా ఆమెను వారించి... రాజేశ్వరమ్మ.

ఊపిరి పీల్చుకొని మళ్లీ మొదలుపెట్టింది.

''ఇక్కడకి వచ్చిన దగ్గర్నుండి చూస్తున్నాను. కా... రికి నేనేనాడూ ఏ సహాయం చేయకపోయినా... ... మనసులో పెట్టుకోక... తన మనసులో నాపట్ల ... భావముందో బయటకు తెలియనివ్వక... నాకన్ని... ధాల సేవలు చేస్తోంది. పిల్లలు నువ్వు సరేసరి.

నా శేష జీవితం మీ నీడలో హాయిగా గడచిపోతు... దన్న నమ్మకంతో వసంతకు పెళ్లికానుకగా ఈ హా... ఇద్దామని నిశ్చయించుకున్నాను'' అంది ఆవిడ.

''దీనికిచ్చేస్తే మరి మరదళ్లు, ఒదిన పేచీలు పె... రని నమ్మకం ఏమిటి?'' సంశయిస్తున్నట్లుగా అ... గాడు కోదండం.

''వాళ్ల పేచీలతో నాకు పనేముంది. నేనిక్కడికొచ్చి అప్పుడే ఆర్నెల్ల పైనే అయ్యింది. ఏ ఒక్కరన్నా ఎ... వున్నారని అడిగారా. ఒక్కనాడయినా చూశా... అందుకే నేను ఈ నిర్ణయానికొచ్చాను. ఇది ద... దగ్గర పన్నెండు తులాల దాకా వుంటుంది. దీన్ని చె... పించి వసంతకు కొత్త నగలు చేయించు!'' చెప్పిం... విడ స్థిరంగా.

కోదండం ముఖంలో హాసరేఖలు పొడసూపాయి.

అవసరానికి ఆదుకున్న తల్లి గొప్ప మనసు చూ... అతనికి ఆనందంతో నోట మాటరాలేదు.

''అమ్మ మొదటి దైవము...'' అని ఎందుకంటా... అతనికి ప్రత్యక్షంగా అర్థమైంది.

బామ్మ చూపిన అవ్యాజానురాగానికి వసంత కళ్లు... నీళ్లూరాయి.

అత్తగారి మనసు అర్థమైన కావేరి హృదయమం... పశ్చాత్తాపంతో నిండిపోయింది.

★

